# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 17 జనవరి, 2025 | పేజీలు : 06


## ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, జనగామ జిల్లా కలెక్టర్, రిజ్వాన్ భాషా షేక్, అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో కలెక్టర్, రిజ్వాన్ భాషా షేక్, సందర్శించారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించి, అర్హులను ఎంపిక చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో, కే.గోపిరాం, ఎమ్మార్వో, పి రవీందర్, ఎంపీడీవో, జలంధర్ రెడ్డి, ఆర్ఐ కిషోర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రవీణ్ కుమార్,ఏఈఓ, సర్వేయర్లు పాల్గొన్నారు.

**పాలకుర్తి:** 4 సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా అన్ని శాఖల అధికారులు పని చేస్తున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మండలంలోని లక్ష్మి నారాయణపురంలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డీఆర్డీవో వసంత, తహశిల్దార్‌లు రవీందర్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గడువులోపు పూర్తి చేసి సాగు, తాగు నీరు అందించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అన్ని పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి రైతులకు సాగు, త్రాగు నీటి అవసరాలను తీర్చాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో పెండింగ్ ఉన్నటువంటి అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు నిరంతరం సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఎక్కడైనా పనుల ప్రగతిలో ఆటంకాలు ఉంటే వాటి పరిష్కారానికి అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి రైతులకు భరోసా కల్పించడంలో ప్రజా ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ఎస్సారెస్పీ డీబీయం 38, 31 16 కాలువలతో పాటు అన్ని సాగునీటి కాలువలల్లో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

# అసలైన లబ్ధిదారుడికే పథకాలు

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః**నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే షురూ అని అర్హులందరికి ప్రభుత్వ పథకాలు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేకాధికారిణి హరి చందన తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలసి కంది సంగారెడ్డిలలో ప్రభుత్వ పథకాల సర్వే పరిశీలించారు.గురువారం సంగారెడ్డిజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి కంది మండలం చిమ్మాపూర్, సంగారెడ్డి పట్టణంలోని బృందాన్ కాలనీలో రైతు భరోసా ,ఇందిరా ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలు కోసం చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్‌డి ఓ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్, విజయలక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాస సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





'మెదక్'లో క్షేత్ర స్థాయిలో సర్వే షురూ..

(లోపలి పేజీలో)

# అండర్‌పాస్ వంతెన కోసం ధర్నా



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ పట్టణం బానాపురం ఇందరమ్మ కాలనీకి వెళ్లె విధంగా బైపాస్‌పై అండర్ పాస్ నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వయించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ అండర్‌పాస్ నిర్మాణం చేయకపోతే ఇందిరమ్మ కాలనీ వాసులు, ఎల్లంల, సిద్దెంకి, పెద్దరాంచర్ల, చౌదర్‌పల్లి శ్రీనివాసపురం, పోచన్నపేట, పెంబర్తి, యాదాద్రి భువనగిరి ప్రాంతాలకు వెల్లడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. అండర్‌పాస్ నిర్మాణం చేయకపోతే పిల్లలు, వృద్దులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడంతో రోడ్డు ప్రమాదాలు జరగే ప్రమాదం అధికంగా ఉంటుందన్నారు. సివిల్ ఇంజనీర్, కలెక్టర్ జోక్యం చేసుకొని అండర్‌పాస్ బ్రిడ్జీ నిర్మాణం చేయించాలన్నారు. అధికారులు స్పందించకుంటే బ్బాందులు పడే గ్రామాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, పొత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, బిట్ల గణేష్, కళ్యాణం లింగం, పందిళ్ల కళ్యాణి, బూడిద ప్రశాంత్, బొట్ల శ్రావన్, పాము శ్రీకాంత్, ధర్మబిక్షం, ధరావత్ మహేందర్, బండ సౌందర్య, బూడిద అంజమ్మ, శివరాత్రి రాజు చీర శ్రీను, మేడ అనందం తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకపోవడంపై ఆగ్రహం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుల ఫిర్యాదు మేరకు హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య గురువారం హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ సెంటర్ ని తన బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఆరోగ్య శాఖ ఇచ్చినటువంటి రిజిస్ట్రేషన్ నిబంధనలకు విరుద్ధంగా సంస్థను నడిపిస్తున్నారని, అదేవిధంగా ఆల్కహాల్ బాధితులకు తగినట్టుగా వసతులు కల్పించలేదని, రిజిస్ట్రేషన్ లో చూపించిన విధంగా రెసిడెంట్ డాక్టర్ అందుబాటులో లేకపోవడం లాంటి ఉల్లంఘనలను గమనించి షోకాజ్ నోటీస్ ఇచ్చి మూడు రోజులలో అన్ని సంబంధిత ధ్రువపత్రాలతో సమాధానం అందించాలని, నిబంధనలను సరిగా పాటించాలని ఆదేశించారు. సైక్రియాట్రిస్టుతో సేవలు అందిం చాలని సూచించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, అలాగే జిల్లాలోని మిగతా డి అడిక్షన్ సెంటర్స్ ని కూడా ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని డాక్టర్ అప్పయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వోతో పాటు ఎస్ఓ జి ప్రసన్నకుమార్, విప్లవ కుమార్ పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన 1992/93 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన బోయిని సమ్మయ్య తండ్రి బోయిని లాలయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సమ్మయ్య స్నేహితులు సమ్మయ్య కుటుంబాన్ని పరమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తీగల మహేందర్ రావు, తోడేటి రవీందర్, బండి రవీందర్, నాంపల్లి వీరేశం, గంధం రాజనర్సు, కాసగాని మహేందర్, బోయినీ తిరుపతి, ఎడ్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కల్యాణం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని శ్రీవేల్పుగొండ లక్ష్మి నరసింహస్వామి గుట్ట కింద టెంపుల్‌లో పూజారి కృష్ణమాచారి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో అమ్మవారికి చీర నగలు అమ్మవారికి ధరించి గోదాదేవికి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంచూరి యుగంధర్, కమల, గందె సోమన్న, సమత, బజ్జూరి సంతోష్, రేవతి, బెలడె సీత, రామయ్య, విజయ, ఇమ్మడి మాధవి, సారోజన, రాజు, సుమ, మాధవి, ధనలక్ష్మి, స్వాతి, గీత, అనిత, స్వర్ణలత, శిరీష, అంకిత, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సుధాకర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/టేకుమట్ల :** నూతన ఎస్ఐ గా దాసరి సుధాకర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం ఆధ్వర్యంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సత్కరించారు. మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, వీవర్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, బిసి సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, సర్పంచ్ స్వామి రావు, మండల నాయకులు చిరంజీవి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అందేలా ప్రణాళిక



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారునికి అందేవిధంగా కృషి చేయాలని జెడ్పీ సీఈవో అన్నారు. మండల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో మధురీ కిరణ్ చంద్ర షా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ డా. వైరాధాఇషన్, ఆర్డీవో వెంకన్న, ఎంపీడీవో సుమన్‌లతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మండల పంచాయితిరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ దుబ్యాల గ్రామానికి చేరుకొని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగి రవి, బిక్కినేని సంపత్ రావు, పోలుదాసరి రాజేశం, మాదిగ స్టూడెంట్ ఫడరేషన్ జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్, మాదిగ జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, మండలం అధ్యక్షులు పారనంది బుచ్చయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు బోయిన కిష్టయ్య పాల్గొన్నారు.

# 18న వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లిప్రతినిధి :** ఈనెల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ భూపాలపల్లి జిల్లా పర్యటన ఉంటుందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ తెలిపారు. వచ్చేనెల లో హైదరాబాదులో నిర్వహించ వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం లో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 18న వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ జిల్లా పర్యటన స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటన ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 1 ఒకటి గంటల సమయం మంద కృష్ణ మాదిగ భూపాలపల్లి జిల్లాకు చేరుకుంటారని, పత్రికా, మీడియా మిత్రులు గమనించగలరని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ ఎఫ్, ఎంజెఎఫ్ అన్ని అనుబంధ సంఘాల జిల్లా నాయకులు మండలాల స్థాయి నాయకులు గ్రామాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని అంబాల చంద్రమౌళి కోరారు.

# పేద ప్రజల ఆపద్బాంధవుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి :** పేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుని పెద ప్రజల ఆపద్బాంధవుడిలా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదుకుంటున్నారని అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు ఐత సంపత్ అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన జలగం లావణ్యరవి దంపతుల కుమారుడు అన్వేష్ ఊపిరితిత్తులు, కిడ్నీ, గుండే సంబంధిత వ్యాధితో బాధపడుతూ వెంటిలేటర్ పైన చావుబతుకుల మధ్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన గురువారం అన్వేష్ వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారని అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు సంపత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూములు పరిరక్షించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో దొమ్మటి సత్యం ఆక్రమించిన ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డివో ఉమారాణికి వినతి పత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీలో సర్వేనెంబర్ 111లోని ప్రభుత్వ భూమిని దొమ్మటి సత్యం అక్రమించుకోని మూడు ఎకరాల్లో కర్రకోత మిల్లు, ప్లాటుకు పహారిగోడకు నిర్మించారన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఆభూమిని సర్వే చేసి నిరుపేదలకు కేటాయించాలన్నారు.

# కార్మిక భవనం పునర్నిర్మాణం కోసం పోస్టుకార్డులు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కాశీబుగ్గలో ఆజాం జాహి మిల్ కార్మిక భవన స్థల పరిరక్షణ అఖిలపక్ష కమిటీ సమావేశం ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించడానికి ప్రముఖ రచయిత ప్రొఫెసర్ రామ చంద్రమౌళి విచ్చేసి సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన పోస్టుకార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన పోస్టు కార్డులను ప్రదర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. మిల్ కార్మిక భవనాన్ని కూల్చి వేయడాన్ని ఖండిస్తూ ఆ స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఈ కార్మిక భవనాన్ని సీఎం రేవంత్‌రెడ్డి రూ. 10 కోట్లు కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మా నాన్న ఆజాం జాహి కార్మికుల కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్, బీజేపీ నగర నాయకుడు సముద్రాల పరమేశ్వర్, కార్మిక కుటుంబ సభ్యులు గంజి సాంబయ్య, గుత్తికొండ రవి, నగేష్, చిమ్మని గోపి, అజయ్, బొప్పరాతి రమేశ్, రామ భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికి రూ.12వేలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరికీ రూ.12 వేలు ఇవ్వాలి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వివిధ రకమైన ఆంక్షలు పెట్టి పేదలకు రూ.12 వేలు తగ్గించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉపాధి లేని వారే కార్డు ను కలిగి ఉన్నారని, ఆ కార్డు ఉన్న వారికి భూమి ఉన్నదని, అదేవిధంగా పనీ చేయలేదనే నేపంతో రూ. 12 వేలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అంక్షలు లేకుండా ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరికీ రూ.12 వేలు అందించాలని డిమాండ్ చేశారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు, మోతె జై పాల్ రెడ్డి, కోమాండ్ల గోపాల్ రెడ్డి, మోతే పద్మనాభ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్య, మోటూరి రవి, కోడారి రవి, భూక్యా వీరన్న, కడారి కుమారస్వామి, జర్పుల వీరన్న, కందుల రాజీ రెడ్డి, అల్లి రవి, పత్రి కుమారస్వామి, చుండు ప్రశాంత్, తుత్తూరు రమేష్ ఉన్నారు.

# 18న విప్లవ కార్మిక సంఘాల విలీన సభ

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** విప్లవ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ అన్నారు. ఈనెల 18వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు విప్లవ కార్మిక సంఘాలైన రెండు ఐఎఫ్టియుల విలీన సభ సభను జయప్రదం చేయాలనికోరుతూ గురువారం కాశిబుగ్గ జంక్షన్ లో కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. బండి కుమార్ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడారు. సభలో ముఖ్య అతిథిగా ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రసంగిస్తారని, ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్ జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, జనార్ధన్, సీతారామయ్య, కొక్కు సారంగపాణి ప్రసంగించనున్నట్లు తెలిపారు. దర్శి బన్న నర్సింగ్గం, గద్దల ప్రభాకర్ సాంబయ్య, కిరణ్, రమేష్, రాజేష్, ఎండి ఖాన్, హరిబాబు, ఎండి అక్బర్, సుద్దాల వీరయ్య, తదితరులుపాల్గొన్నారు.

# లద్ద పురుగుతో లబోదిబో అంటున్న రైతన్నలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** మొక్కజొన్న చేనుకు లద్దపురుగు సోకడంతో రైతన్నలు విలవిల్లాడుతున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర లొ కాశ బోయిన మల్లయ్య అనే రైతు తనకు చెందిన వ్యవసాయ భూమిలో రెండెకరాల పత్తి చేను వేశాడు. అయితే అతివృష్టో, అనావృష్టో, వాతావరణము సరిగ్గా లేకపోవడం తెలియదు, కానీ పంట దిగుబడి పత్తి సరిగా రాకపోవడం తో, పత్తి చేను మొత్తం పీకి అందులో మొక్కజొన్న వేశాడు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా" మొక్కజొన్న చేను వేసిన దగ్గర నుండి లద్దపురుగు సోకడంతో తీవ్రమైన ఇబ్బం ది ఎదుర్కొంటున్నాడు. రెండు ఎకరాల మొక్కజొన్న వేయడానికి 5 సంచులు కొనుగోలు చేశాడు. ఒక్కో సంచి 2000 రూపాయలు, దుక్కిమందుకు 3000 రూపాయలు, మొదటిసారి మొక్కజొన్న పై మందు పిచికారి చేయడానికి 1700 రూపాయలు, కొంత పని చేసింది కానీ దురదృష్టవశాత్తు వర్షం పడడంతో మళ్లీ లద్దపురం తీవ్రత ఎక్కువైఇబ్బంది ఎదుర్కొంటున్నాడు. అయితే ఏ పుట్టలో ఏ పాము ఉందో అనే సామెత మాదిరి తన పక్క రైతు పిచికారి చేసే మందులో నిర్మాపౌడర్ మిక్స్ చేసి కొడితే పురుగు తీవ్రత తగ్గుతున్నదని తెలపడంతో గురువారం 1500 రూపాయలు లీటరు నార మందు కొనుగోలు చేసి అందులో 50 రూపాయలు పెట్టి నిర్మాణ పౌడర్ కొనుగోలు చేసి కలిపి కొట్టడు. ఫలితం కోసం ఎదురు చూస్తున్న రైతు మల్లయ్య.

# బెల్ట్‌షాపులు మూసేయాలని తహసీల్దార్‌కు వినతి

## డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొగ్గెల తిరుపతి




**ప్రజాపక్షం/రేగొండ:** మండల కేంద్రంలోని వైన్ షాపుల నిర్వాహకుల సిండికేట్ అరికట్టాలని, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మద్యం కేంద్రాలను డివైఎఫ్ఐ నాయకులు సందర్శించారు. అధిక ధరలకు మద్య అన్ని అమ్ముతున్న వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రేగొండ మండల తహసిల్దార్ శ్వేతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.తిరుపతి మాట్లాడారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహన జరుగుతూ మద్యం ను అధిక రేట్లకు అమ్ముతూ దోచుకుంటున్న, వైన్స్ షాపులు, బెల్టు షాపులపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని, నిబంధనలు పాటించని వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని, వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి అక్రమ దందా చేస్తున్నారని, బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ దోచుకుంటున్నారు. వైన్స్ షాపుల్లో కొన్ని బ్రాండ్లకు కృత్రిమ కొరతను సృష్టిస్తూ, బెల్ట్ షాపులకు సప్లై చేస్తున్నారు. వైన్ షాపులో యజమానులు అధిక ధరలకు బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయడం బెల్టు షాపుల నిర్వాహకులు వాటిపై రేట్లు పెంచి అమ్మడం జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంలో అనేక అనుమానాలకు తావిస్తుందని, అధికారులు నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపులు వైన్ షాపులు యజమానులు రెచ్చిపోయి ఇష్టానుసారంగా మద్యం వ్యాపారం చేస్తున్నారని, గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, ఇష్టానుసారంగా మద్యం పేరుతో దందా చేస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకొని, బెల్టు షాపులను రద్దు చేయాలని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు, మండల కన్వీనర్ బోగిరి నితిన్, పసుల బన్నీ, నవీన్, రాకేష్, అజయ్ పాల్గొన్నారు.



# ఇన్‌స్పైర్ యూత్ అధ్యక్షులుగా మాడగాని నరేష్‌గౌడ్

**ప్రజాపక్షం/రేగొండ:** ఇన్స్ పైర్ యూత్ అధ్యక్షులుగా మాడగాని నరేష్ గౌడ్ నియమితులైనట్లు మాజీ అధ్యక్షులు తడక శ్రీకాంత్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఇన్స్‌పైర్ యూత్ నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా మాడగాని నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎంజాల శివ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాడగాని నరేష్ గౌడ్ మాట్లాడుతూ, గతంలో యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఇక నుండి కూడా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. నా మీద ఉన్న నమ్మకంతో నాకు పదవి అప్పగించిన యూత్ సభ్యులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఎంజాల అనిల్, మోటపోతుల నాగరాజు గౌడ్, గండి సుమన్, ఎంజాల బిక్షపతి, మాడగాని సురేష్, గండి నరేష్, మాడగాని విజయ్, బైరగాని రామకృష్ణ, మల్లెబోయిన శ్రీకాంత్, తాళ్లపల్లి రాజు, మడగని శివ, వెన్నల రాజు, తడక నవీన్, బొడ్డు రాము తది తరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నూతన ఎస్ఐగా తమాషారెడ్డి



**ప్రజాపక్షం/కాళే-శ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా తమాషారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లాలో చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పలిమెల పోలీసు స్టేషన్ లో ఎస్ఐ విధులు నిర్వహిస్తున్న తమాషా రెడ్డిని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా ఇక్కడ పనిచేసిన ఎస్ఐ చక్రపాణిని మహాదేవపూర్ 2 ఎస్ఐగా నియమితులైయ్యారు.

# కోటగుళ్ళలో ఎస్ఐ సాంబమూర్తి పూజలు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో గురువారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లినాగరాజుకార్యక్రమాలు నిర్వహించారు.

# కురుమలంతా ఐకమత్యంతో ఉండాలి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** కురుమలంతా ఐకమత్యంతో ఉండాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, బిర్లా ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో, కురుమ సంఘం, 2025 నూతన సంవత్సర, క్యాలెండర్ ను, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కురుమ సంఘం ఆధ్వర్యంలో, వారు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కడియం శ్రీహరి మాట్లాడారు. కురుమ సంఘం మండల అధ్యక్షు లు, బండ చంద్రమౌళి, కురుమ సంఘం నాయకులు కంచరాములు, సేవేల్లి, సంపత్, చౌదర్పల్లి భాస్కర్, చౌదర్పల్లి, శేఖర్, బర్ల కుమార్, మోటేవీరస్వామి, గవ్వల మల్లేశం, ఐల మల్లేష్, కురుమ సంఘం నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కాజీపేట :** కాజీపేటలో కల్లుగీత కార్మిక సంగం జిల్లా అధ్యక్షు లు గౌని సాంబయ్య గౌడ్ అధ్యక్షతన కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరై కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు సాంబయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి మరణించిన,తీవ్ర గాయపడిన గీతా కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కుల వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని,ప్రమాదం అని తెలిసినా కల్లుగీత కార్మికులు తమ జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో కల్లుగీత వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు.వృత్తి చేస్తున్న సందర్భంలో జిల్లాలో ప్రమాదవశాత్తు తాటి చెట్లపై నుండి,మరణించిన,తీవ్ర గాయాల పాలైన గీతా కార్మికుల ఎక్స్‌గ్రేషియాను ఏడాది గడిచిన ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఆ కుటుంబాలలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి నూతనంగా ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్టులను జిల్లాలోని గీత కార్మికులకు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా నిధుల మంజూరులో జాప్యం చేస్తున్నందున ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎక్స్‌గ్రేషియా బాధితులతో నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ సలహాదారులు,కాజీపేట మండల అధ్యక్షుడు మోడెం రాజేందర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు నాగపూరి రాజయ్య గౌడ్, తాళ్లపల్లి శ్యాం గౌడ్,పిల్లల కుమారస్వామి గౌడ్, బుంగాని రాజేంద్రప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో యువత రక్తదానం




**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత రక్త దాన శిభిరంలో కాళేశ్వరం గ్రామంలోని 21 మంది యువకులు పాల్గొని రక్త దానం చేసారు. ఈ సందర్భంగా వైద్య శిభిరంలో రక్త దానం చేసిన యువతను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రత్యేకంగా అభినందించి వారికి ప్రసంశా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సుస్మిత, డాక్టర్ అక్షయ్, డాక్టర్ హరిణి వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు రక్త దాన దాతలు రాజబాపు, రాకేష్, సంతోష్, శరత్, గణేష్, ముస్తాక్ అలి, మహబూబ్, రాము, గణేష్ నాయక్, నగేష్, సుమన్, శ్రవన్, సందీప్, రాజన్ ఖాన్, సుబ్రహ్మణ్య స్వామి, శివ, రంజిత్ తదితరులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు సహకరించాలి

## తహసీల్దార్ ఎం శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాయపర్తి :** ప్రభుత్వ సంక్షేమ పారదర్శకంగా సహకరించాలని తహసిల్దార్ ఎం.శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ వరం రేషన్ కార్డు క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ఈనెల 21 నుండి రెవెన్యూ గ్రామాల వారిగా గ్రామసభలను నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని గ్రామ ప్రజలు అందుబాటులో ఉండి సరియైన సమాచారాన్ని అందించాలని వారు కోరారు. పథకాల అమల్లో ఎలాంటి పైరవీలకు తావుండ రాదని గ్రామసభల్లో అర్హులైన వారికే పథకాలు అందేట్లు చూడాలని, ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయుటకు సహకరించాలని, వారు ప్రజలను కోరారు. ఏపీ ఓ కుమార్, ఏఈఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శి ఆస్మా, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాటి సుదర్శన్ రెడ్డి, కందికట్ల రాజయ్య, నరసింహారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా...

**ప్రజాపక్షం/చెన్నారావుపేట:** మండల కేంద్రంలో నూతన భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో నూతన పార్టీ కార్యాలయాలను ప్రారంభించబోతున్నమన్నారు. రానున్న గ్రామ సర్పంచ్ ఎలక్షన్ లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, సంగెం శంకర్, కట్ల రామచందర్‌రెడ్డి, దుంకదువ్వ రంజిత్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, ఖానాపూర్ మండల అధ్యక్షులు అశోక్ రాధారపు, సీనియర్ నాయకులు విజయ్ రెడ్డి, కొండ్లే లక్ష్మీనరసయ్య, ఎర్ర రాజు, కీసరి సాంబరాజు, కోకిస విఘ్నేష్ గౌడ్, నవీన్‌రెడ్డి,ఖలీల్,మామిడాలరమేష్,మేడి సంతోష్, కందాల చంద్రమౌళి, మరాటి ఉప్పులయ్య, కర్రే సాయి బాబా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భాస్కర్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన కావటి భాస్కర్ యాదవ్‌ను నియమిస్తూ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ నియామకపత్రాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం భాస్కర్‌కు అందించడం జరిగింది. భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో యాదవ హక్కుల కొరకు పోరాడే బాధ్యతను అప్పగించిన యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్‌కు, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు శెట్టి వంశీమోహన్ యాదవ్‌కు, జిల్లా అధ్యక్షుడు తాటి వెంకటేష్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు భాస్కర్‌ను అభినందించారు.



## వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

### నేడు త్రిశూల స్నానం, రేపు అగ్నిగుండాలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయానికి భక్తుల తాకిడి కొనసాగుతుంది. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆలయంలో పుష్పయాగ కార్యక్రమం నిర్వహించారు. సప్తవర్ణాల ఏకాంతసేవలో వీరభద్రస్వామి సేదతీరారు. దేవాస్థాన అర్చకులు వివిధ రకాల పూలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పుష్పయాగంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేడు ఆలయ కోనేరులో త్రిశూల స్నానం, రేపు బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఇఒ కిషన్ రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, వీరభద్రయ్య, వినయ్ శర్మలు పాల్గొన్నారు.

## సర్వే పకడ్బందీగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల కోసం చేపట్టిన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే బృందానికి పలు సూచనలు చేశారు. ఈ నెల 20వ తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని, ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమన్నారు. సర్వే ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అనంతరం కుర్చపల్లి గ్రామ శివారులో గల గుట్టను ఆయన పరిశీలించడం జరిగింది. ఆయన వెంట తహశిల్దార్ మౌసిన్, పంచాయితి కార్యదర్శి కవిత ఉన్నారు.

## 6 గ్యారంటీలు అమలు పరచలేక అక్రమ కేసులు

### ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేటీఆర్‌పై అక్రమ కేసు : ఎమ్మెల్యే సునీత రెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** ఆరుగ్యారంటీలు అమలుపరచడం చేతకాక అది ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫార్ములా ఈ రేసింగ్ అనేది కాలుష్యం నివారణ కోసం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రికల్ వాహనాల అవగాహన కోసం ఏర్పాటు చేసేదని దానికి 55 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్టుగా ఫార్ములా ఈ రేసింగ్ నిర్వాహకులు అధికారు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. అధికారికంగా 55 కోట్లు ఖర్చు అయినట్టుగా లెక్కలు ఉన్న కేటీఆర్ పై కక్ష సాధింపుగా కేసు నమోదు చేశారని ఆరు గారెంటీలు అమలు పరచలేక బిఆర్‌యస్ నాయకులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆమె అన్నారు. 6 గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా, తులం బంగారం, మరెన్నో ఉన్నాయని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో.ప్రజలు గమనిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత వస్తుందని ఉద్దేశంతో, ఇలాంటి అక్రమ కేసులు పెట్టి అందరిని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే నాయకులపై కేసులు బనాయిస్తున్నారు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నయీముద్దీన్, మాజీ జెడ్పిటిసి బబ్యా నాయక్, నాయకులు శేఖర్ సత్యం గౌడ్ టిఆర్‌ఎస్ నాయకులు ఎల్లం కౌన్సిలర్ రామచందర్, నాయకులు సంతోష్ రెడ్డి, జగదీష్, పంబల బిక్షపతి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలి

### మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

**ప్రజాపక్షం/ కమలాపూర్:** గతంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని, లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగతామని మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఈ సందర్భంగా హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. నీచ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ, గతంలో సర్పంచులు, ఎంపిటిసిలు గాని ఇతర నాయకులు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు రావాలని అంటే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని, పార్టీ మారాలని బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేని తరుణంలో ఇతర పార్టీ నాయకులను తమ పార్టీలోకి రావాలని, లేనిచో మీరు చేసిన పనులకు బిల్లులు ఇవ్వమని చెప్తుతుందని, వివిధ గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు సర్పంచులు గానీ ఇతర నాయకులు గానీ అప్పులు తెచ్చి ఇంట్లో ఏది ఉంటే తాకట్లు పెట్టి మరి అభివృద్ధి చేస్తే ఆ బిల్లులు ఇవ్వకపోగా పార్టీ మారారని నీచ రాజకీయాలకు ఒడిగడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసురుతూ మీకు ప్రజాక్షేత్రంలో బలం లేదని, సరైనా లీడర్, క్యాడర్ లేదు కాబట్టే ఇతర పార్టీ నాయకుల మీద మీ పార్టీ ఆధారపడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బండి కోటేశ్వర్, బోగి బిక్షపతి, జెట్టి సారంగపాణి, ఎండి. రాజ్ మహమ్మద్, పుస్కూరి రాంబాబు, చిట్టి సుందరయ్య, పబ్బు సుభాష్, ఎగ్గోజు శ్రీనివాస్, చోటేమియా, మేడిపల్లి రాజు, గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూములకు అనుమతులు మంజూరు చేయగలరు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రహదారుల విస్తరణకు అవసరమైన అటవీ భూములకు అనుమతులు మంజూరు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అటవీ అనుమతులు మంజూరుపై అటవీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాలకు మంజూరైన రహదారుల విస్తరణ, నూతన రహదారులకు నిర్మాణాలకు అటవీ భూములు కేటాయింపుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, అటవీశాఖ మార్గదర్శకాల ప్రకారం నియోజక వర్గంలో మంజూరైన రహదారులు విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి అటవీశాఖ భూములు కేటాయింపు చేయాలని కోరారు. రహదారుల విస్తరణ ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, రహదారుల విస్తరణ వల్ల అభివృద్ధితో పాటు ట్రాఫిక్ సమస్యలు సైతం తొలగిపోయి, ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతగానే దోహదపడుతాయని తెలిపారు. ప్రకృతిని రక్షించే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ రహదారుల విస్తరణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ వెంకటేశ్వర్లు, నేషనల్ హైవే ఈఈ మనోహర్, పంచాయితి రాజ్ ఈ ఈ వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయదుర్గ ధార్మిక సేవా పురస్కారానికి సాహితీవేత్త ఎంపిక

### మర్పడగ క్షేత్రంలో 19న అందుకోనున్న పురస్కారం

**ప్రజాపక్షం/గజ్వేల్:** ఆధ్యాత్మిక, ధార్మిక, సాహిత్య, సేవా రంగాలలో విశిష్ట సేవలు అందించిన యువ అవధాని, సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు అవుసుల భాను ప్రకాష్ కు శ్రీ విజయదుర్గా ధార్మిక సేవా పురస్కారం ప్రధానం చేయనున్నట్లు శ్రీ విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ చెప్పెల హరినాథశర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19న మర్పడగ శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున క్షేత్రంలో నిర్వహించే విజయదుర్గా పీఠాధిపతులు వెదురుపాక గాడ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ పురస్కారం అందజేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వృత్తి రీత్యా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లాల్ గడి మలక్ పేట ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పని చేస్తున్న భాను ప్రకాష్ ఇప్పటివరకు 40కి పైగా అష్టావధానాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించగా, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా యువతను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పద్య, గేయ, వచన కవితా ప్రక్రియలలో 25 కు పైగా వైవిధ్యభరితమైన రచనలు అందించగా, తెలుగు రాష్ట్రాల్లోని పలు సంస్థలు పురస్కారాలతో భాను ప్రకాష్‌ను సత్కరించినట్లు గుర్తు చేశారు. సాహిత్య మాధ్యమంగా దేశభక్తి, దైవభక్తిని, సనాతనధర్మం వైభవాన్ని పరివ్యాప్తం చేస్తున్న భాను ప్రకాష్ కృషికి గుర్తింపుగా శ్రీ విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ పక్షాన ఈ పురస్కారాన్ని అందిస్తుండగా, మెదక్ జిల్లా బూర్గుపల్లి భాను ప్రకాష్ స్వస్థలమని వివరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ ఉన్నత పాఠశాలలో 200607 బ్యాచ్ కు సంబంధించి గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 17 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులం ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థి దశలో ఉన్నప్పుడు వారు చేసిన తీపి జ్ఞాపకాలను మరోసారి నెమరు వేసుకున్నారు. తమ తో పాటు ముగ్గురు విద్యార్థులు అకాల మరణం చెందగా వారి ఆత్మ శాంతి చేకూరాలని పూర్వ విద్యార్థులు మౌనం పాటించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు మేమోటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు నర్సింహ, రవీందర్, దేవేందర్, శ్రీనివాస్, సంజీవ్,నరథ్యం, వెంకటస్వామి, విద్యార్థులురాజేందర్, మల్లేష్, కర్ణాకర్, లక్ష్మి రెడ్డి, వేణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఝాన్సిరెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి మండలంలోని వివిధ గ్రామాలలో బాధిత మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేసి తక్షణ ఆర్థిక సహాయం అందజేసి వారికి చేయూతగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సేవాదళ్ అధ్యక్షుడిగా ఏకు రవీందర్

### స్థానిక ఎంఎల్ఎ, అయిత చేతుల మీదుగా ఆర్డర్ కాపీ



**ప్రజాపక్షం/చిట్యాల:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల ఆదేశాల మేరకు స్థానిక ఎంఎల్‌ఎ గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా గురువారం చిట్యాల మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఏకు రవీందర్ ఆర్డర్ కాపీ తీసుకున్నట్లుగా తెలిపారు. అనంతరం రవిందర్ మాట్లాడుతూ నాకు జిల్లా సేవాదళ్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు గుర్తించి అధ్యక్ష పదవి నాకు ఇచ్చి నందుకు శిరసా కృతజ్ఞతుడనై ఉంటానని తెలుపుతూ, సహాయ సహకారం అందించిన రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ పీసీసీ కార్యదర్శి దబ్బెట రమేష్, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పర్లపల్లి కుమార్, మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## పలువురిని పరామర్శించిన ఇంచార్జి ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు గొడుగు శ్రీనివాస్, పెద్దబావి తండా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వాంకుడోత్ లాలూ నాయక్, రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాకీ కొండయ్యలు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డి పరామర్శించడం జరిగింది. అదేవిధంగా మొండ్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలేముల ఉప్పలయ్యకు కాలు విరగ్గా ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మచ్చ సాయిలు, దౌపాటి కొండయ్య, యాదమ్మ మృతిచెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, ఈజీఎస్ డైక్టర్ అందే యాకయ్య, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మండల యూత్ అద్యక్షులు యాకన్న, ఏఎంసీ డైరక్టర్లు దేశగాని నాగరాజు, వెంకన్న, క్రాంతి, రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ శాస్త్రవేత్తలకు ప్రోత్సాహాలందిస్తే మరెన్నో సృష్టిస్తాం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** గ్రామీణ శాస్త్రవేత్తలకు ప్రోత్సాహమందిస్తే మరెన్నో ప్రజలకు ఉపయోగపడే పరికరాలు అందిస్తామని తౌటి భూమయ్యచారి అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 29 సంవత్సరాల నుంచి ఎన్నో పరిశోధనలు చేసి 52 ఇన్నోవేషన్స్ చేశానని, ప్రభుత్వం మరింత ప్రోత్సాహమందిస్తే జిల్లాకు పేరు తీసుకవస్తానన్నారు. 1996 లో విండ మిల్ పవన విద్యుత్ తయారుచేసి రాష్ట్రపతి అవార్డుతో పాటు 25 వేల పురస్కారం అందుకున్నానని 2012 లో రాష్ట్రపతి భవన్‌లో మార్చి 9 నుండి 15 వరకు జరిగిన ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్‌లో పవన విద్యుత్ మిషన్ విండో మిల్ తయారుచేశానన్నారు. జిల్లాలో ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో గ్రామీణ శాస్త్రవేత్తలలో మొదటి శాస్త్రవేత్తగా పేరు వచ్చిందన్నారు. వాతావరణంలో ఉన్న కాలుష్యాన్ని తగ్గించడం కోసం




ఇంటిలో వ్యాపార సముదాయాలలో కాలుష్యాన్ని దుమ్ము ధూళి నుంచి ప్రజలను రక్షించడం కోసం వాటర్ బేస్ట్ ఎయిర్ ప్యూరిటీ డివైస్‌ని కనిపెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా గదిలో ఉన్న దుమ్ము ధూళి అంతా ఈ పరికరంలోకి వచ్చి చేరుతుందని, అతి తక్కువ ఖర్చుతో ఈ డివైస్ తయారుచేయవచ్చన్నారు. ఇలాంటి పరికరాలు ప్రభుత్వం గుర్తించిపెద్దపెద్ద నగ



రాలలో ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అతివృష్టి, అనావృష్టి రాకుండా సమతూల్య వాతావరణం నెలకొని అవసరమైన మేరకు వర్షాలు పడేలా ఈ మిషన్ దోహదపడతుందన్నారు. తాను చేసిన రెండు ఇన్నోవేషన్లకు పేటెంట్ రైట్స్ కూడా వచ్చాయన్నారు.

# బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వై.ఓమయ్య



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఏఐటియుసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఈనెల 30,31 తేదీలలో కోరుట్ల పట్టణంలో జరిగే రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వై.ఓమయ్య అన్నారు. గురువారం ఏఐటియుసి కార్యాలయంలో రాష్ట్ర రెండవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీడీ కార్మికుల సంక్షేమంకోసం గత యాభై సంవత్సరాలుగా నిరంతర పోరాటాలతో కార్మికుల చట్టాలు సాధించి పెట్టిన ఏకైక ఫెడరేషన్ ఏఐటియుసి అని అన్నారు. బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు కోరుట్ల పట్టణంలో జరుగుతున్నందున జిల్లాలోని బీడీ కార్మికులు, టేకేదారులు, బట్టి కార్మికులు, గుమాస్తాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభల్లో న్యాయమైన డిమాండ్లపై తీర్మానాలు చేయబడతాయని అన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపిన 18 మందికి జైలుశిక్ష

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ ఆదేశానుసారంతో డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ పరిదిలో వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపటంతో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా 15న డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లలో స్టేషన్ల వారిగా పట్టుబడిన 18 మందికి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని గురువారం జిల్లా కోర్టులో హాజరుపర్చగా వారికి స్పెషల్ జ్యూడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం శిక్షలు విధించారు. శిక్షలు పడ్డ వారి వివరాలిలా ఉన్నవి టౌన్ 2 పిఎస్ పరిధిలోని ఎండి అసాద్ అహ్మద్, స్వస్థలం నాగారాం నిజామాబాద్ 1 రోజు జైలు శిక్ష, టౌన్ 5 పిఎస్ పరిధిలోని బద్ధి భూమయ్య, స్వస్థలం సిర్పూర్ గ్రామం మోపాల్ మండలంకు ఒక రోజు జైలు శిక్ష, మాక్లూర్ పిఎస్‌లోని నిమ్మల చిన్న ఒడ్డెన్న,కు ఒక రోజు, పిప్రి కాలనీకి చెందిన ప్రదీప్‌కు రెండు రోజులు, అదరంగి సాయిలుకు ఒక రోజు, స్వామిగౌడ్‌కు ఒక రోజు, ప్రాకష్ నారాయణ్‌కు రెండు రోజులు, దయాకర్‌కు ఒక రోజు, గౌతంనగర్‌కు చెందిన భూమయ్యకు రెండు రోజులు, ఇందూరు నాగరాజు, రెండు రోజుల ఐలు శిక్ష విధించినట్లు అసిస్టెంట్ కమీషనర్ రాజా వెంకట్‌రెడ్డి తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి జైలుశిక్ష

**ప్రజాపక్షం / మాక్లూర్ :** మాక్లూర్ మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారిలో ఒకరికి రెండురోజులు, మరొకరికి ఒకరోజు జైలుశిక్ష విధించినట్లు స్థానిక ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# నాను మహరాజ్ జాతర మహోత్సవానికి హాజరైన డీసీసీ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలం బంద్రేవ్ తాండ గ్రామంలో నిర్వహిస్తున్న నాను మహారాజ్ జాతరకు డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు హాజరై,నాను మాహారాజ్ 32వ జయంతి సందర్భంగా జరిగిన మహోత్సవం లో పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు.ఈ సందర్భాగా ఆలయ కమిటీ సభ్యులు బాజా భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు.పూజా అనంతరం పూల మాలలతో సన్మానించారు.అనంతరం కబడ్డీ పోటీలు నిర్వహించారు.పోటీలో పాల్గొనన్నున్న ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలిపి ఆటగాళ్లను పరిచయం చేసుకున్నారు.పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు 12000 రూపాయలు బహుమతిగా అందించారు.

ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి,మాజీ జెడ్ పి.టి.సి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మండల పార్టీ అధక్షుడే బొల్లోజి నర్సయ్య,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి మల్లారెడ్డి,పోతరెడ్డి,మాజీ జెడ్పిటిసి రొడ్డమారుతి,దశరథ్ రాజేశ్వర్,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఈటల శ్రీనివాస్,అడెల్లి ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్,సాదా ప్రశాంత్,తేజునాయక్,సత్యపూల్ రెడ్డి,విలాస్,ముఖ్యార్,మసీర్,ఎర్రోళ్ల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

### బీజేఎల్పీ నేత ఎమ్మెలే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిజామాబాద్ జిల్లా కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనియాడారు.జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ బోర్డు ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని,రైతులు ఇకపై ఈ బోర్డును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బోర్డు ఏర్పాటులో రైతుల కృషితో పాటు ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి కూడా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,నాయకులు రావుల రాంనాథ్,మెడిసెమ్మ రాజు,తక్కల రమణ రెడ్డి,ముత్యం రెడ్డి,మండల అధ్యక్షుడు మారగంగా



రెడ్డి,వెంకటరెడ్డి,నాయకులు వీరేశ్,విలాస్,పోతన్న,వొడిసెల అర్జున్,అర్జున్,సాహెబ్ రావ్,శ్రవణ్,రాజేశ్వర్ రెడ్డి,చంద్రకాంత్,తిరుమల చారి,దినేష్,విజయ్,కార్తీక్,సుంకరి సాయి,కొండాజీ శ్రావణ్,ఎల్లయ్య,లక్ష్మారెడ్డి,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు గొలుసు దొంగల అరెస్ట్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఒంటరి మహిళలే లక్ష్యంగా వరుస గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని మూడవ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనెల 4న తెల్లవారు జామున జిల్లా కేంద్రంలోని గౌతంనగర్‌లో ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళ మెడలోంచి బంగారు గొలుసును లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మూడో టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. గాలింపు చర్యల్లో భాగంగా గురువారం ఉదయం గొలుసు దొంగతనాలకు పాల్పడిన సాయి అతనికి సహకరించిన కీర్తి రాజు ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకుని విచారించగా వారే దొంగతనాలకు పాల్పడి ఒక తులం ఏడు గ్రాముల బంగారు గొలుసును దొంగలించినట్లు




ఒప్పుకున్నారని మూడవ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు. అరెస్ట్ చేసిన ఇద్దరు దొంగలను గురువారం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.

# మండలంలో బిజెపిని మరింత బలోపేతం చేస్తా



**ప్రజాపక్షం / మాక్లూర్ :** భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మాక్లూర్‌మండల నూతన అధ్యక్షులుగా గంగోని మాదారి మమతను నియమించినందున బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాక్లూర్ మండలంలో పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తు పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు అడుగు వేస్తానని వారు అన్నారు. మండల అధ్యక్ష పదవిని పార్టీ కార్యక్రమాలకు నియమాలకు కట్టుబడి ఉంటు ఎప్పటికప్పుడు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేస్ రెడ్డి పై సోషల్ మీడియాలో వాల్ పోస్టర్ల రూపంలో తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతిపక్ష పార్టీలకు హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజానాయకుడు పైడి రాకేష్‌రెడ్డి అని వారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో సైతం అధికార పార్టీకి నియోజకవర్గ ప్రజల సమస్యలను ముందుంచడంలో పైడి రాకేష్‌రెడ్డికి సాటి ఎవరు లేరని వరు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారాలు చేస్తే వదిలే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. అలాగే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఇందూరు జిల్లాలో ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం, దశాబ్దాల కాలం నాటి పసుపు రైతుల ఆకాంక్ష ఈ సంక్రాంతి పండుగవేళ కానుకగా పసుపుబోర్డు ప్రకటించి ఇందూరు జిల్లాకు పసుపు బోర్డు జాతీయ ఛైర్మన్‌గా స్తానిక నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డిని నియమించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఇందూరు ఎంపి, ఎదురులేని నాయకుడు ధర్మపురి అర్వింద్ గత ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో పసుపు రైతులకు ఇచ్చిన మాటను వమ్ము చేయకుండా కఠోర దీక్ష పూనుకొని పసుపు బోర్డును తెచ్చేవరకు పోరాడి నేడు నియోజకవర్గ పసుపు రైతులకు కన్నుల పండువగా ఎంతో సంబరంగా నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ప్రారంభించారన్నారు. రైతుల పక్షాన ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మనందరి రైతుబిడ్డ ఎంపి దర్మపురి అరవింద్ రైతుల పక్షాన పోరాడేది, ఇచ్చిన మాటను నిలబెట్టేది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమేనని తెలిపారు. మండలానికి నూతన అధ్యక్షురాలిగా నియమించినందున ఎంపి దర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, కంచెట్టి గంగాదర్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, మాక్లూర్ మండల బిజెపి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.